ntnews.com
నమస్తే తెలంగాణ
శుక్రవారం 24 నవంబర్ 2023







గంభీరావుపేట: మండల కేంద్రంలో కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న సర్పంచ్ శ్రీధర్ పంతులు; కొత్తపల్లిలో కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న జిల్లా రెడ్డి సంఘ సభ్యులు, వీర్నపల్లి: భూక్యాతండాలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ భారతి, బీఆర్ఎస్ శ్రేణులు

# భారీ మెజార్టీయే లక్ష్యంగా..

- కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఇంటింటా ప్రచారం
- మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపాలని విజ్ఞప్తి
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు





ముస్తాబాద్: పోతుగల్‌లో రామన్న గెలుపు కోసం ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు, మండల కేంద్రంలో బీడీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు, గూడెంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో పత్రాలతో పచారం చేస్తున్న మహిళా నాయకులు

ముస్తాబాద్, నవంబర్ 23: సిరిసిల్ల ఖ్యాతి దేశం నలువైపులా వ్యాప్తిచెందేలా అభివృద్ధి చేసిన ప్రగతి ప్రదాత మంత్రి కేటీ రామారావుకు భారీ మెజార్టీ అందించాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచాం చేస్తున్నారు. గడపగడపకూ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, సహకార సంఘం అధ్యక్షులు తన్నీరు బాపురావు, అన్నం రాజేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్ణచందర్‌రావు, వెన్నమనేని శ్రీనివాస్‌రావు, జితేందర్‌రావు, మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సర్పంచ్ గాండ్ల సుమతి, సెస్ మాజీ డైరెక్టర్ విజయరామారావు, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, జెల్ల వెంకటస్వామి, చిట్నేని అంజన్‌రావు, సీ హెచ్ నర్సింగరావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, చెవుల మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల అంజయ్య, భరత్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 23: మండలంలోని గ్రామాల్లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, వైస్‌ఎంపీపీ కదిరె భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి గురువారం గడపగడపకూ తిరిగి ప్రచారం చేశారు. కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు కొండ రమేశ్‌గౌడ్, అందె సుభాష్, రాగం ఎల్లయ్య, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, జబ్బార్ ఉన్నారు.

## గులుగుడుగులుగుడే...గుద్దుడు గుద్దుడే

అభివృద్ధి, సంక్షేమంపై కొంత అసంతృప్తి ఉన్నా గులుగుడు గులుగుడే, ఈ నెల 30న కారు గుర్తు మీద గుద్దుడుగుద్దుడే అనే నిశ్చిత అభిప్రాయంతో ప్రజలు ఉన్నారని నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. కేటీఆర్‌కు మద్దతుగా గురువారం గొల్లపల్లిలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత అభివృద్ధిని చేసి చూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోమారు ఆశీర్వదించి గెలిపించాలన్నారు. పెద్ద ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తి చేసుకున్నామని ఇక విద్య, వైద్యంపై దృష్టిపెట్టి దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే దృఢసంకల్పంతో కేసీఆర్ ఉన్నారని స్పష్టం చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి, పీఏసీఎస్ డైరెక్టర్ ల్యాగల సతీశ్‌రెడ్డి ఉన్నారు.

## అభివృద్ధిని చూసి కేటీఆర్‌ను ఆశీర్వదిద్దాం

గంభీరావుపేట, నవంబర్ 23: మండల కేంద్రంలోని కేటీఆర్‌కు మద్దతుగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొమ్మిదిన్నరేళ్లలో గ్రామస్తులకు మంజూరైన ఆయా సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. కేటీఆర్‌ను తిరిగి భారీ మెజార్టీతో గెలిపించుకుని అభివృద్ధిని కొనసాగించుకుందామని తెలిపారు.

## రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

గంభీరావుపేట, నవంబర్ 23: రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని మన ప్రాంతంలో అభివృద్ధిని కొనసాగించుకుందామని రెడ్డి సేవా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కూర అంజిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అంజిరెడ్డి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని రెడ్డి కుటుంబ సభ్యులను కలసి ప్రభుత్వ పథకాలపై వివరిస్తూ కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గడ్డమీది శ్రీకాంత్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, సభ్యులు వంగ సురేందర్‌రెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, ఆసిరెడ్డి రాంరెడ్డి, మాడుగు విజయభాస్కర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, అబ్బడి తిరుపతిరెడ్డి, ఎర్రం అంజిరెడ్డి, సతీశ్‌రెడ్డి, అక్కపల్లి ప్రవీణ్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, దేవారెడ్డి పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో కొనసాగుతున్న ప్రచారం

వీర్నపల్లి, నవంబర్ 23: మండలంలోని అన్ని గ్రామాల్లో కేటీఆర్‌కు మద్దతుగా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం కొనసాగుతున్నది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గురువారం బూత్‌ల వారీగా గడప గడపకూ తిరుగుతూ రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసీరాం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణంలో..

సిరిసిల్ల టౌన్, నవంబర్ 23: సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ నేతలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం నిర్వహించిన ప్రచారంలో ప్రజాప్రతినిధులు, వార్డు అధ్యక్షులు, బూత్ కమిటీల ఇన్‌చార్జిలు పాల్గొని మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. మూడోవార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మ్యానిఫెస్టో పత్రాలను ఇంటింటా పంపిణీ చేసి కేటీఆర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.




ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో మాట్లాడుతున్న నాఫ్సకాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు



ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, శివనగర్‌లో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు, నెహ్రూనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు